# ఉదయ్ కష్టాన్ని గుర్తించి సముచిత స్థానాన్ని ఇచ్చిన
# ఇంగ్లండ్ లేబర్ పార్టీ

- ఆత్మీయ అభినందన సన్మాన సభ
- ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు



**ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), డిసెంబర్15:** ఉదయ్ చేసిన కష్టాన్ని గుర్తించి, సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించినందులకు ఇంగ్లండ్లోని లేబర్ పార్టీ వారిని,అంత నమ్మకాన్ని వారికి కలిగేలా పనిచేసిన ఉదయ్ ను ఎఫ్ఎల్డిఐ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు కొనియాడారు.విదేశములో ఉన్న వరంగల్ ప్రముఖ




వరంగల్ లోని న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర్ రావు పుత్రికను వివాహమాడి అక్కడే స్థావర మేర్పర్చుకున్న ఉదయ్ వరంగల్ కు వచ్చిన సందర్భములో ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించిన వద్దిరాజు వెంకటేశ్వర్ రావు, గణేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పీవీ రావు మాట్లాడుతూ...ఇంగ్లండ్లోని నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ పార్లమెంట్ నియోజకవర్గం ఈ మధ్య జరిగిన ఎన్నికలలో అద్భుత ప్రజాదరణ పొంది కేవలం 4వేల ఓట్లతో విజయానికి దూరమైన వ్యక్తి ఉదయ్ నాగరాజు అని అన్నారు.ఒక తెలుగు వాడు,వరంగల్ వాస్తవ్యుడు అవడం ఒక గొప్ప విషయం అని కొనియాడారు.ఉదయ్ నాగరాజు పుట్టి పెరిగింది హనుమకొండ లోని నక్కలగుట్టలో రాంటెక్ ఇంజనీరింగ్ కాలేజీలో పట్టభద్రుడై ఇంగ్లాండ్ వెళ్లి తన ప్రతిభతో లేబర్ పార్టీలో చేరి అందరి మన్ననలు పొందరాన్నారు.ఎన్నికలలో అతి కష్టమైన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఉదయ్, లేబర్ పార్టీ అధికారంలోకి రావడములో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.ఆయనకు తగిన గుర్తింపు ఇవ్వడం,గెలిచిన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చే గురుతర భాద్యత ఇవ్వడం గమనార్హం అని అన్నారు.



**ఉదయ్ నాగరాజు**

అభినందన కార్యక్రమానికి పురఃప్రముఖులైన న్యాయవాదులు,డాక్టర్లు,వివిధ రంగాల వ్యాపార ప్రముఖులు,హాజరైయ్యారు. అనంతరం ఉదయ్ నాగరాజు మాట్లాడుతూ...తన సుదీర్ఘ కృషి లేబర్ పార్టీ గుర్తించడంలో చాలా మంది భారతీయుల, తెలుగువారి,ముఖ్యముగా వరంగల్ ఆశీస్సులు న్నాయని తెలిపారు. హాజరైన ప్రముఖులలో మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనచారి,మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్,మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్,అల్లూరి ట్రస్ట్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు,ఓంనమశ్శివాయ,కాంట్రాక్టర్స్ యూనియన్,డాక్టర్స్ యూనియన్ డాక్టర్ రాకేష్, బిజెపి హామ్రెండ్ రెడ్డి, డా.రాకేష్ ఐమా ప్రెసిడెంట్, లయార్ సహోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, డా.శివ సుబ్రమణ్యం,వినెస్ జ్యూలర్స్ రవి చంద్ర, డా.సుధాకర్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రెడ్డి,పుల్లూరి వెకటేశ్వర్లు,పీవీ మదన్ మోహన్లు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
# అభిమానులకు కృతజ్ఞతలు

- తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి
- తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు
- ప్రజాజీవనయాత్రలో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలి
- ప్రజలందరి చల్లని ఆశీస్సులతో మరిన్ని విజయాలతో ప్రజాసేవలో ముందుకెళ్ళాలి
- తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(తొర్రూర్)ప్రతినిధి (సాంబ), డిసెంబర్15:** తనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తన కుటుంబ సభ్యులు,స్నేహితులు మరియు అభిమానులందరికీ తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి కృతజ్ఞతలుతెలియజేశారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల




తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ..ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని.మీ ప్రజాజీవనయాత్రలో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరి చల్లని ఆశీస్సులతో మరిన్ని విజయాలతో ప్రజాసేవలో ముందుకెళ్లాలని పేర్కొన్నారు.అనంతరం హనుమాండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ....ఈ ప్రత్యేకమైన రోజున తనకు శుభాకాంక్షలు తెలిపిన తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.మీలో ప్రతి ఒక్కరి నుండి చాలా ప్రేమ,ఆప్యాయతతో చుట్టుముట్టబడినందుకు నేను చాలా కృతజ్ఞుడను అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇది నిజంగా మరపురాని జన్మదిన వేడుకను మాటల్లో చెప్పలేనంతగా హత్తుకుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు సదాశివరావు, యాదగిరి,కాంగ్రెస్ నాయకులు పెద్దగని సోమయ్య, సోమరాజశేఖర్,నర్కుటి గజ,ప్రవీణ్,తొర్రూర్ ఎస్జి సూపర్ మార్కెట్ అధినేత టేకు సమ్మయ్యలు పాల్గొన్నారు.